ప్రజాశక్తి
ఆదివారం 4 ఆగస్టు 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలో రూ1.26 కోట్ల పనులకు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం శంకుస్థాపన చేశారు. ఆ పనులకి సంభందిచి క్లబ్ రోడ్డు దగ్గర శిలాఫలకం ఆవిష్కరిం చారు. కందుకూరు క్లబ్ నుంచి ఆదిఆంధ్ర కాలనీ వరకు 16.65 లక్షలతో తారురోడ్డు నిర్మాణం, మధ్యలో వాగుపై రూ 1.1 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ రోడ్డు అధ్వానంగా మారడంతో ఈ ప్రాంత ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ఎన్నికలకు ముందు స్వయంగా చూశానన్నారు. అందుకే మొదటి ప్రాధాన్యతగా ఈ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం రాళ్లవాగును ఎంఎల్ఎ పరిశీలించారు.పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, బిజెపి నాయకులు ఉన్నం భాస్కర్,టిడిపి నాయకులు చదలవాడ కొండయ్య, నల్లూరి సుబ్బారావు, ముచ్చు శ్రీను, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డేళ్ల రవిచంద్ర, అల్లం వెంకటేశ్వర్లు ఉన్నారు.

భారీగా తహశీల్దారులకు పోస్టింగ్‌లు

కలెక్టరేట్‌లో అన్ని విభాగాలు భర్తీ

సార్వత్రిక ఎన్నికల వేళ ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన తహశీల్దారులకు మళ్లీ జిల్లాలో పోస్టింగ్‌లు ఇచ్చారు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల ఎంఎల్‌ఎల సిఫార్సులు, అధికారుల అవసరాల రీత్యా జిల్లాలోని 42 మంది తహశీల్దారులకు పోస్టింగులు ఇచ్చారు. మండలాలతోపాటు, కలెక్టరేట్‌లోని అన్ని విభాగాల తహశీల్దారుల పోస్టులను కలెక్టర్ భర్తీ చేశారు. 12 మంది డిప్యూటీ తహశీల్దారులకు పోస్టింగ్‌లు ఇచ్చారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో 2024 జనవరి ఒకటిన ఉత్తర్వులు ఇచ్చారు. ఇక్కడ పనిచేసిన తహశీల్దారులకు ప్రకాశం, గుంటూరు, తిరుపతి జిల్లాకు బదిలీ చేశారు. రాష్ట్ర సిసిఎల్ఎ అధికారులు గత నెల 20న మరో ఉత్తర్వులు ఇచ్చారు. తహశీల్దారులు తమ సొంత జిల్లాకు బదిలీ చేయాలని ఇచ్చిన ఉత్తర్వులతో కలెక్టర్ ఒ. ఆనంద్ శనివారం భారీగా తహశీల్దారులు, డిప్యూటీ తహశీల్దారులకు జిల్లాలోని అన్ని మండలాలకు కేటాయించారు.

తమకు అనుకూలమైన ప్రాంతానికి తహశీల్దారులు, తమకు ఉపయోపడుతారని ఉద్దేశంతో ఎంఎల్ఎలు సిఫార్సులతో పోస్టింగ్‌లు నిర్వహించారు. కలెక్టరేట్‌లో సుమారు ఏడుమంది తహశీల్దారులకు పోస్టింగ్‌లు ఇచ్చారు. కలెక్టరేట్ ఎఒగా టి.విజయ్ కుమార్‌ను నియమించారు. లీగల్ సెల్ తహశీల్దారుగా పి. విజయ్‌కుమార్, ఎల్ఎ తహశీల్దారిగా ఎన్. రమాదేవితో పాటు పలువురిని బదిలీ చేశారు.

రేలా హాస్పిటల్

మల్టీ స్పెషాలిటీ కన్సల్టేషన్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -నెల్లూరు
చెన్నైలోని ప్రముఖ మల్టీస్పెషాలిటీ, క్వాటర్నరీ హెల్త్‌కేర్ సెంటర్ అయిన రేలా హాస్పిటల్‌కు చెందిన నగరంలోని పొగతోట ప్రాంతంలో మల్టీ స్పెషాలిటీ కన్సల్టేషన్స్ కేంద్రాన్ని ప్రారంభించారు. శనివారం ఈ ప్రారంభోత్సవానికి రేలా హాస్పిటల్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ మొహమ్మద్ రేలా ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా చిత్తూరు జిల్లాకు చెందిన 8 ఏళ్ల జ్ఞాన సాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా రేలా హాస్పిటల్ చైర్మన్ మొహమ్మద్ రేలా మాట్లాడుతూ చిన్నతనంలోనే ప్రాణాంతక కాలేయ వ్యాధిని జ్ఞాన సాయి అధిగమిం చిందన్నారు. జ్ఞాన సాయి 2016లో రేలా హాస్పిటల్లో ప్రాణాలను రక్షించే కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స చేశామని, ఆ చికిత్సలు చేసే సమయానికి ఆ పాప వయస్సు కేవలం 9 నెలలు మాత్రమేనన్నారు. నిజానికి తమ బిడ్డ పై ఆశను కోల్పోయిన ఆమె తల్లిదండ్రులు తమ బిడ్డను మెర్సీ కిల్లింగ్ చేయాల్సిందిగా కోర్టును సైతం ఆశ్రయించారన్నారు. అప్పటి ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని ప్రొఫెసర్ రేలాకు కేసును రిఫర్ చేశారన్నారు. ట్రాన్స్‌ప్లాంట్ చేసిన ఎనిమిదేళ్ల తర్వాత జ్ఞాన సాయి వైద్య కేంద్రం ప్రారంభోత్సవానికి హాజరు కావడం సంతోషకర మన్నారు. నగరంలో ప్రారంభిస్తున్న ఈ కేంద్రం నుంచి హెపటాలజీ, పీడియాట్రిక్ హెపటాలజీ, హెచ్‌పిబి, కాలేయ మార్పిడి, న్యూరో సర్జరీ, న్యూరాలజీ, వెన్నెముక స్పోర్ట్స్ మెడిసిన్, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, రేడియేషన్ ఆంకాలజీ, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ, కార్డియోథొరాసిక్ వాస్కులర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ, గుండె ఊపిరితిత్తుల మార్పిడి, పల్మోనాలజీ, కార్డియాలజీ వంటి స్పెషలైజేషన్లలో కన్సల్టేషన్స్ ను అందిస్తుందన్నారు. తమ వైద్య కేంద్రాలు అత్యున్నత స్థాయి నిపుణులు, అత్యాధునిక సాంకేతికత నాణ్యమైన సంరక్షణను ద్వితీయ శ్రేణి నగరాలకు తీసుకురావాలన్న ఆకాంక్షతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నా మన్నారు. జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నిర్వాహకులు

వయనాడ్ బాధితుల సహాయార్థం

సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో

విరాళాలు సేకరణ

ప్రజాశక్తి-నెల్లూరు
కేరళలోని వయనాడ్ ప్రాంత వరద బాధితుల సహాయార్థం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. శనివారం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ నుంచి స్టోన్ హౌస్ పేట మీదుగా కేవలం గంట సేపు నిర్వహించిన విరాళాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన కనిపించింది. ఒక గంటలో రూ. 13,928 విరాళాన్ని ప్రజలు స్వచ్ఛందంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ , నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో వయనాడ్ బాధితుల సహాయర్థం విరాళాలు సేకరించి పార్టీ రాష్ట్ర కమిటీ ద్వారా బాధితులకు అందజేస్తామన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేరళ వయనాడ్ ప్రాంత బాధితులకు ఈ విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టామ న్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సహరిస్తున్నందుకు వారికి కతజ్ఞతలు తెలిపారు. అన్ని శాఖలు విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించి బాధితుల సహాయార్థం మన వంతు కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ విరాళాల సేకరణలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, పి సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, మూలం ప్రసాద్,కత్తి పద్మ, శాఖ కార్యదర్శులు ఎస్ అంకయ్య, ముసలయ్య మరియు సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

'నారాయణ'లో తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : నారాయణ ఆస్పత్రిలో చిన్నపిల్లల వ్యాధుల విభాగం, కాన్పులు గర్భకోశ వ్యాధుల విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు బి హరిప్రసాద్ రెడ్డి , నారాయణ డెంటల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్ రెజినాల్డ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హరిప్రసాద్‌రెడ్డి మాటాడుతూ ప్రతి ఏడాది ప్రపంచ తల్లి పాల వారోత్స వాలను నిర్వహిస్తున్నామన్నారు. తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఇప్పటి వరకూ నారాయణ మాతృ సేవా పథకం ద్వారా ఉచిత సేవలు పొందు తున్న గర్భిణులకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మరికొన్ని ఉచిత దంత వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలి పారు. నారాయణ డెంటల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు అజయ్ రెజినాల్డ్ మాట్లాడుతూ గర్భి ణులకు కొన్ని రకాల దంత సమస్యలు వస్తున్నా యన్నారు. నారాయణ మాతృసేవా పథకంలో సేవలు పొందు తున్న గర్భిణులకు అవసరమైన దంత సంరక్షణ సేవలను అందిస్తామన్నారు. నారాయణ మాతృ సేవా పథకంలో ఉచిత దంత వైద్య సేవలు అందించేలా ఈ పథకంలో భాగస్వామ్యులు చేసినందుకు నారాయణ వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ బి.హరి ప్రాసాద్‌రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. గైనకాలజీ విభాగాధిపతి డాక్టరు ప్రసన్న మాట్లాడుతూ తల్లిపాలు త్రాగడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. నారాయణ హాస్పిటల్ చిన్నపిల్లల వైద్యులు డాక్టరు రవీంద్రనాధ్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణులకు బిడ్డకు పాలు ఇవ్వడం మానకూడదన్నారు. నర్సింగ్ సిబ్బంది తల్లి పాల ఆవశ్యకత గురించి నాటక రూపంలో ప్రదర్శన ఇచ్చారు. అలాగే క్విజ్ ప్రోగ్రామ్‌లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు ఆర్. హరీష్, డిప్యూటి మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టరు అరుణ్కాంత్, అసిస్టెంట్ మెడికల్ సూప రింటెండెంట్ డాక్టరు సతీష్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు వనజ కుమారి, నారాయణ హాస్పిటల్ ఏ.జి.ఎం ఏ.సి శేఖర్ రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీవాణి ఉన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి

తోటపల్లిగూడూరు: తోటపల్లి గూడూరులోని అంగన్‌వాడీ కేంద్రాలలో శనివా రం ఘ నంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వ హించారు. ఐసీడీసీ సూపర్ వైజర్ పి. రంగమ్మ పర్యవే క్షణలో ఈ కార్య క్రమం జరిగింది. రంగ మ్మ మాట్లాడారు. అంగన్ వాడీ కార్యకర్తులు ఎం. రాజేశ్వర మ్మ, కె. భాగ్యలక్ష్మి, పి. జతురత, స చివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా లు, తల్లులు పాల్గొన్నారు.

సరికొత్త ఆవిష్కరణలు.. టెక్నాలజీ అవసరం..

ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు :ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు సరికొత్త ఆవిష్కరణలు, టెక్నాలజీ నేటి సమాజానికి ఎంతో అవసరమని, నూతన టెక్నాలజీతో ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైద్యులకు పిలుపు నిచ్చారు. నగరంలోని అనిల్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన అసోసియేషన్ ఆఫ్ ఫల్మోనాలజిస్ట్స్ ఆఫ్ సీమాంధ్ర కాన్ఫరెన్స్ (ఎపిఎస్ ఎసిఒఎన్-2024)కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతిని వెలిగించిన ఆయన ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎంపి వేమిరెడ్డి మాట్లాడుతూ తాను 5వ రాష్ట్రస్థాయి సమావేశానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఊపిరితిత్తుల ఆరోగ్యం, దాని సంబంధిత వ్యాధులు , వాటికి చికిత్స చేయడానికి కొత్త టెక్నాలజీపై ప్రజలను అవగాహన కల్పిం చడానికి ఈ సమావేశం ఎంతో దోహదపడుతుందన్నారు.కోవిడ్ -19 వల్ల వైద్య వ్యవస్థ ఎలా ఇబ్బందులు పడిందో ప్రతి ఒక్కరికీ తెలుసని,యువ డాక్టర్లు సరికొత్త చికిత్సా విధానాలను అన్వేషించాలని సూచించారు. ఊపిరితిత్తుల వ్యాధులపై గ్రామీణ ప్రాంతాల్లో అంతగా అవగాహన లేదని,వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చివరగా కార్యక్రమానికి హాజరైన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రలను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. టిడిపి నాయకులు కాటంరెడ్డి రవీంద్రరెడి, ఏపిఎస్ఏసిఒఎన్ వ్యవస్థాపకులు, సభ్యులు ఉన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నోట్ పుస్తకాలు పంపిణీ

కందుకూరు : టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 430 మంది విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగ్‌లను కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంఎల్ఎను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు కాలేజీకి గౌరవం పెంచేలా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంఎల్ఎ విద్యార్థులకు సూచించారు. పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు 15 ఫ్యాన్లు, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర 5 ఫ్యాన్లు, ఓగూరు నాయకుడు అల్లం వెంకటేశ్వర్లు కంప్యూటర్ ను కాలేజీకి ఉచితంగా అందజేస్తామని ప్రకటించగా వారిని ఎంఎల్ఎ అభినందించారు. ప్రిన్సిపాల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు, పిడి సుబ్బారావు, అధ్యాపకులు, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరు శ్రీని వాసరావు ఉన్నారు.

వ్యవసాయ యంత్ర పరికరాలు తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని పాలూరు రైతు సేవా కేంద్రంలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలను మండల వ్యవసాయాధికారి వి రాము శనివారం పరిశీలించారు. ఈ యంత్రాలను యంత్ర సేవా పథకం కింద పాలూరు,మదనగోపాల పురం,దొండపాడు గ్రామాల్లో పంపిణీ చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వి రాము మదనగోపాల పురం,పాలూరు గ్రామాలలోని యంత్ర పరికరాలను కో కన్వీనర్ బుస్సరెడ్డి సుబ్బారెడ్డి,సభ్యులు గోసల శ్రీనివాసులు రెడ్డి , వ్యవసాయ శాఖ యం పీ ఈ ఓ, సి హెచ్ బ్రహ్మయ్యలతో కలిసి 15 పరికరాలు తనిఖీ చేశారు. మిగిలిన పరికరాలు వ్యవసాయ పనుల నిమిత్తం పొలాల్లో ఉన్నట్లు గ్రూప్ సభ్యులు తెలిపారు. పరికరాలను ఇతరులకు విక్రయిస్తే రెవెన్యూ చట్టం కింద తగు చర్యలు తీసుకుంటామని వి రాము హెచ్చరించారు.

యంత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

కృష్ణపట్నంలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కృష్ణపట్నంలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం జరిగింది. అదాని కష్ణపట్నం పోర్టు సహకారంతో అదాని ఫౌండేషన్ కష్ణపట్నం పంచాయతీ సంయుక్తంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ సందర్భంగా కష్ణపట్నంలోని శివాలయం ప్రాంతం నుంచి పనులు ఫౌం డేషన్ హెడ్ రాజేష్ రంజన్, యేకొల్లు కోదండరామయ్య ,బొనిగి ఆనం దయ్య, గ్రామస్తులు క్లిన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించారు. గ్రామంలోని డ్రైనేజీ కాలువలను క్లీన్ చేయ డం, మురుగునీరు నిల్వ లేకుండా చేయడంతో పాటు గ్రామంలో మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షణ చేయడమే లక్ష్యంగా అదాని ఫౌండేషన్ కషి చేస్తుందని ఆదా ని ఫౌం డేషన్ హెడ్ రాజేష్ రంజన్ తె లిపారు. కార్యక్రమంలో రాగాల శివ కష్ణ, టి శ్రీధర్, పం చాయతీ కార్య దర్శి మస్తానయ్య, వీఆర్వో అవినా ష్, గోవిందయ్య, రామకష్ణ, వెంకట రమణయ్య, అక్కయ్య గారి ప్రసాద్, కరణం నాగరాజు, సురేష్, ఆదిశేష య్య, అదాని ఫౌండేషన్ ప్రతినిధు లు రమేష్ బాబు, రవీంద్ర అరుణ్ ఉన్నారు.

క్లీన్ అండ్ గ్రీన్ చేపడుతున్న దృశ్యం

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి-గుడ్లూరు :మండలంలోని నరసాపురం దగ్గర నుంచి కావలి వైపు వెళు న్న రెండు ఇసుక లోడు ట్రాక్టర్లను పోలీసులు శనివారం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. మండలంలోని జానకంపేట దగ్గర ఉన్న ఉప్పుటేరు రేవు నుంచి లింగసముద్రం మండలం, చిన్నపవనికి చెందిన కొందరు ఎలాంటి అనుమతులు లేకుండానే ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో నరసాపురం దగ్గర మాటు వేసి పోలీసులు కావలికి అక్రమంగా తరలిపోతున్న ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.

గ్రామాల్లో మెరుగైన పారిశుధ్యం

ప్రజాశక్తి-గుడ్లూరు : గ్రామాల్లోని వీధుల్లో ఎక్కడా చెత్త లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని పారిశుధ్య కార్మికులకు ఎంపిడి వై వెంకటేశ్వర్లు తెలిపారు. గుడ్లూరులోని మెయిన్ బజార్లో చెత్తని తొలగిస్తూ ఉండగా ఎంపిడిఒ శనివారం పరిశీలించారు. మెరుగైన పారిశుధ్యం నిర్వహణకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు.

'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లూరు : ఉపాధి హామీ పనులు పారదర్శకంగా చేపట్టాలని ఎంపిడి వై వెంకటేశ్వర్లు ఆదేశించారు. మండలంలోని రాజు గారి చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఉపాధి కూలీలకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లను ఆయన ఆదేశించారు. ఉపాధి కూలీలతో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి ఎన్ ఎం ఎం ఎస్ కు ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కందుకూరులో 2023- 24 విద్యా సంవత్సరములో 8వ తరగతి విద్యార్థులకు జరిగిన నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ కు ముగ్గురు విద్యార్థులు కే జోయల్ సుధాకర్ , కే కేతన్, బి రామకష్ణ ఎంపికయ్యారని ప్రధానోపాధ్యా యులు ఎం నరసింహమూర్తి తెలిపారు.ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహ మూర్తి మాట్లాడుతూ కందుకూరు బాలుర ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎన్ ఎం ఎంఎస్ కు ఎంపిక కావడం పాఠశాలకు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు గర్వకారణమన్నారు. అన్నారు. ఈ విద్యార్థులకు ప్రతి సంవత్సరము 12000 రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాలకు ఐదు సంవత్సరాలకు 60 వేల రూపాయలు లభిస్తుందని తెలిపారు. వీరికి తరఫీదునిచ్చిన ఉపాధ్యాయులు షేక్ సంధాని భాష, ఎం రమణయ్య, ఎస్ విప్రనారాయణ, ఐ శ్రీనిధి ,పి బాపయ్య ,సరస్వతి, పి మురళీకష్ణ, పి ప్రసాదరావు, డి సుధాకర్ లను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఎన్.ఎం.ఎం.ఎస్ సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా మెరిట్ స్కాలర్షిప్ సర్టిఫికేట్ అందజేశారు. స్టాఫ్ సెక్రటరీ తలపనేని శ్రీనివాసులు, ఎస్ మాధవరెడ్డి ,వై మహల్యారావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, జి వెంకటేశ్వరరావు, కే రాంబాబు ,ఎస్డి జిలాని భాష, ఎం వెంకట్రెడ్డి ఉన్నారు.

హెచ్‌టి వినియోగదారులకు అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ సంస్థకు హెచ్‌టి వినియోగదారులు రూ. కోట్లు బిల్లుల రూపంలో చెల్లిస్తున్నారని, వారు సంస్థకు వెన్నెముక లాంటివారని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ రెవెన్యూ ,ఇంటర్నల్ ఆడిట్ కోటశేఖర్ రాజ ధర్మజ్ఞాని పేర్కొన్నారు. శనివారం విద్యుత్ భవన్‌లో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు ఆదేశాలు మేరకు హెచ్.టి. వినియోగదారుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ రెవిన్యూ ఇంటర్నల్ ఆడిట్ కోటశేఖర్ రాజ ధర్మజ్ఞాని హాజరై మాట్లాడారు. ఇంకా ఎస్.ఈ. మాట్లాడుతూ కార్పొరేట్ ఆఫీస్ వారితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి.మురళీ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ ఎస్.బాల చంద్ర జిల్లాలోని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు సోమశేఖర్ రెడ్డి, ప్రసన్న కుమార్, పరందామయ్య, రాఘవేంద్రం,బెనర్జీ, రమేష్ చౌదరి, నరేంద్ర రెడ్డి ఉన్నారు.

'బూదాటి'కి అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు :అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం అధ్యక్షుడు, మాజీ ఎంయలేసి బూదాటి రాధాకష్ణయ్య ఎంపికైన కందుకూరు మాజీ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ఫణిదపు రోశయ్య ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పద్మశాలి సంఘం జాతీయ అధ్య క్షుడు కందగట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం నుంచి బూదాటి రాధకృష్ణయ్య నియామకపత్రం అందుకున్నారు. అధ్యక్షుడుగా నయమితులైన రాధకృష్ణయ్య పద్మశాలీల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేయాలని రోశయ్య కోరారు. సంఘం పరంగా తాము రాధయ్యకి అన్నివిదాలుగా సహకరిస్తామన్నారు.


పద్మశాలి సంఘం చేనేత విభాగం అధ్యక్షులు బూదాటి రాధకృష్ణయ్య

'మాలకొండ'లో భక్తుల సందడి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం
అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుంచి వివిధ రూపాల ద్వారా రూ694971 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేవి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శనివారం సందర్శించారు. కళాశాలలోని తెలుగు విభాగం వారు నిర్వహించిన అంతర్జాతీయ సెమినార్ కి సంబంధించిన 145 వ్యాసాలు కలిగిన పుస్తకాన్ని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని తెలియచేసే విధంగా సెమినార్ నిర్వహించి అందులో సమర్పించిన పత్రాలను ఒక పుస్తక రూపంలో తీసుకురావడం అబి. నందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగాన్ని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ , తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె. సుజాత , షేక్ షానాజ్ బేగం, టి . ఆర్.ఆర్.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ ఓ.వెంకటేశ్వర్లు ఉన్నారు.

నకిలీ పట్టాల నిర్వాహకులపై క్రిమినల్ చర్యలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని బొమ్మవరం మజర గ్రామమైన అగ్రహారంలో జగనన్న లేఅవుట్ లో ఆ గ్రామానికి చెందిన కొందరు తహశీల్దార్ నకిలీ సంతకంతో పట్టాలు సృష్టించారని వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరామని మండల ఇన్‌చార్జి తహశీల్దార్ గిరీష్ శనివారం తెలిపారు. నకిలీ ఇళ్ల స్థలాల పట్టాలపై విచారించామని వ్యత్యాసాలు గమనించామని తహశీల్దార్ సంతకం ఫోర్జరీ జరిగినట్లు ఆయన తెలిపారు.



మానవత్వం చాటుకున్న మహిళా పోలీస్

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీ వడ్డిపాలెంలో వారం రోజుల నుండి మాటలు రాని మూగ, మతిస్థిమితం లేక రోడ్లపై తిరుగుతున్న 35ఏళ్ల మహిళను జువ్వలదిన్నె సచివాలయం మహిళా పోలీసు పెయ్యల ప్రవంతి గుర్తించి ఆమెను హక్కున చేర్చుకొని గ్రామస్తుల సహాయంతో ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టెపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ మహిళా పోలీసు పెయ్యల ప్రవంతిని అభినందిస్తున్నానని ఇలాంటి ఒక మహిళా రోడ్లపై తిరుగుతున్న సాటి మహిళను ఆదరించాలనే ఆలోచన గొప్పదని మాటలు రాని ఈ మహిళ సైగలతో తన భర్త ఇబ్బందులు పెట్టినట్లు మెడకింద ఒంటిమీద గాయాలు ఉన్నట్లు చెబుతుందని త్వరలో వివరాలు తెలుసుకొని తన వారితో కలుపుతామని తెలిపారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కలిగిరి

మండల కేంద్రమైన కలిగిరి స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సమక్షంలో మండల అధ్యక్షులు మెట్టుకూరు శిరీష అధ్యక్షతన ఎంపిడిఒ రంగ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంఎల్ఎ కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రతిఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉండి అంకితభావంతో ప్రజలకు పనిచేయాలని కోరారు. అదేవిధంగా ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే సకాలంలో పరిష్కరించేదానికి కృషిచేస్తానని తెలిపారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఈ మూడు నెల కాలంలో వారి వారి శాఖల పరంగా జరిగిన అభివృద్ధిని గురించి వివరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-కావలి

జనసేన వీర మహిళ కందుల కవిత ఆధ్వర్యంలో కావలి ప్రభుత్వ హాస్పటల్ ముందు, కావలి మెయిన్ రోడ్డులో గత 5రోజుల నుండి జనసేన పార్టీ క్రియాశీలక నమోదు డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు శనివారం మాట్లాడుతూ జనసేన పార్టీలో వీర మహిళలకు ప్రత్యేక గౌరవం ఉందని, 100 సభ్యత్వాలు దాటిన కవిత 500 సభ్యత్వాలు నమోదు చేయాల్సి ఉందని, గత సంవత్సరం కావలి నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వాలు మూడింతలు రెట్టింపు అయ్యాయని ప్రతి నియోజకవర్గంలో 5వేల సభ్యత్వాలు ఉండాలని జిల్లా పర్యవేక్షకులు వేమూలపాటి అజయ్ సూచనలతో సభ్యత్వ నమోదు గురించి అవగాహన కల్పించి మైలురాయి దాటాలన్నారు. కార్యక్రమానికి జనసేన నాయకులు గునుకుల కిషోర్, వెంకట సుబ్బయ్య, నూనె మల్లికార్జున యాదవ్, జమీర్, నాగార్జున, శాంతి కల, హసీనా, తదితర వీర మహిళలు, కావలి పట్టణ నాయకులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో ఎంఎల్ఎ పరిశీలన

ప్రజాశక్తి-కావలి

ఎంఎల్ఎ దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శనివారం ఏరియా వైద్యశాలలో సందర్శించారు. వైద్య బృందంతో రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్నారు. ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలపై నమ్మకం ఉండే విధంగా సిబ్బంది పనితీరు ఉండాలన్నారు. ఏరియా వైద్యశాలలో ఉన్న సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. సమస్యలను పరిశీలించి కొనుగోలుకు కృషి చేస్తున్నామన్నారు. వైద్య సిబ్బంది అన్ని విధాలుగా అండగా ఉంటాన్నారు. డాక్టర్లు డ్యూటీ టైం వరకు హాస్పిటల్ లోనే ఉండాలన్నారు. డాక్టర్లు, సిబ్బంది పేషెంట్లపై నిర్లక్ష్యం చేస్తే సహించరన్నారు. అభివృద్ధి కమిటీ పర్యవేక్షణ ఉంటుందని, వైద్యశాలలో ఏమైనా సమస్యలు ఉంటే అభివృద్ధి కమిటీకి తెలపాలన్నారు. డాక్టర్లు దేవుళ్లతో సమానమన్నారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పేషెంట్లకు భరోసా ఇవ్వాలని డాక్టర్లను కోరారు.

నిరుపేదకు చేయూత

ప్రజాశక్తి-కావలి

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదను శనివారం హ్యాపీ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు సయ్యద్‌మునీబాషా పరామర్శించి, ప్రోటీన్ ఆహారంతో పాటు, కొంత నగదు సాయం అందించారు. కావలి ఉదయగిరి బ్రిడ్జి వద్ద గత కొంత కాలంగా ఎస్.శ్రీను అనే నిరుపేద గిరిజన యువకుడు (టిబి)జబ్బు అనారోగ్యంతో బాధ పడుతున్నట్లు తెలుసుకున్న హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్. మునీబాషా వెంటనే సంస్థ సభ్యులతో అతని వద్ద చేరుకొని అతనికి కావలసిన సరుకులతో పాటు కొంత నగదును అందించారు. ఈ సందర్భంగా మునీబాషా మాట్లాడుతూ అతనికి ఆదుకునేందుకు హ్యాపీ సేవాసంస్థ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ సలహాదారులు ప్రభుత్వ సయ్యద్. నౌషాద్‌అలీ, ప్రసాద్, బాలకృష్ణ, శీను, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌ఎంసి ఎన్నికలు సజావుగా నిర్వహించండి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : 8వ తేదీ జరిగే ఎస్ఎంసి ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఎంఇఒలు ఎం.దిలీప్ కుమార్, పి.వి రత్నం అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని డిఎల్‌ఎన్‌ఆర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు శనివారం ఎస్ఎంసి ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ప్రాథమిక, ప్రాథమికోన్నత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై కేసు నమోదు

ప్రజాశక్తి కోవూరు : మండలంలోని వేగూరు గ్రామ పెన్నా పరీవాహ ప్రాంతంలో ఇసుకను తీసుకెళ్లి మోడిగుంట గ్రామ పరిసరాల దగ్గర చెడేసి రాత్రి సమయాల్లో ఆ ఇసుకను ట్రాక్టర్ల సహాయంతో అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులను శనివారం తెల్లవారు జామున పట్టుకుని ట్రాక్టర్ను స్వాధీనం చేసుకుని ఎడ్ల బండి మరియు ట్రాక్టర్ వారిపై కేసు నమోదు చేశారు. కోవూరు మండలంలో ఇసుక అక్రమ రవాణాకు ఎవ్వరైనా పాల్పడినట్లైతే వదిలిపెట్టబోమని, దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ వై.రంగనాథ్ గౌడ్ తెలిపారు.

ఉచిత దంత వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో జీవిల సూరారెడ్డి ప్రారంభించిన అవినాష్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూరు పట్టణంలో వారి వైద్యశాల ప్రాంగణంలో ఉచిత మెగా దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం పాల్గొన్నారు. ముందుగా వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి అనంతరం వైద్యశాలను ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేషారత్నంను డాక్టర్ అవినాష్ సత్కరించి పూలబొకే అందించారు. డాక్టర్ శేషారత్నం డాక్టర్ సిహెచ్ అవినాష్‌ను అభినందిస్తూ ఇటువంటి ఉచిత మెగా దంతవైద్య శిబిరం నిర్వహించడం ఎంతో హర్షదాయకమని, ఇటువంటి వైద్య శిబిరాల వల్ల పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందుతుందని ఇటువంటి వైద్య శిబిరాలు మరింతగా పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. డాక్టర్ అవినాష్ ప్రభుత్వ దంత వైద్యులుగా తమ వైద్యశాలలోనే కొనసాగుతూ పేద ప్రజలకు తర్వాత ఈ ప్రాంతంలోని ప్రజలకు తమ వైద్య సేవలు అందించడం సంతోషకరమని అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి డాక్టర్ అవినాష్ వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య చికిత్సలు చేసి ఉచిత మందులను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్ అవినాష్ మాట్లాడుతూ తమ వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దానివల్ల దంత సమస్యలపై అవగాహన, దంతాల పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వ దంత వైద్యుడిగా 32 సంవత్సరాలుగా పని చేసిన అనుభవంతో ఆయన తన సొంత ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గంలో తాను వైద్యశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ అవినాష్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో మండలాల్లో ప్రతినెలా ఉచిత మెగా దంత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. నేడు జరిగిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో సుమారు 100 మందికి పైగా తమ దంత సమస్యలకు వైద్యం చేయించుకొని ఉచిత మందులు పొందారన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ శేషారత్నం

సొంతనిధులతో మరుగుదొడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రతిఒక్కరూ పవిత్రంగా కొలిచే అబ్దుల్ ఖాదర్ ఖాన్ షావలీ దర్గా నూతన మరుగుదొడ్ల నిర్మాణంకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 5 లక్షలు, ఎంఎల్ఎ కాకర్ల సురేష్ లక్ష రూపాయల తమ సొంత నిధులు అందజేశారు. శనివారం స్థానిక పట్టణంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న అబ్దుల్ ఖాదర్ ఖాన్ షావలీ దర్గా గంథ మహోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని దర్గాలో జరుగుతున్న ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి ప్రాంత అభివృద్ధి దర్గా అభివృద్ధికి తమ వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందన్నారు. ముస్లిముల కార్పొరేషన్ అభివృద్ధికి వాటి నుండి వచ్చే ప్రతి సంక్షేమం ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడేలా ఎంఎల్ఎ కాకర్ల సురేష్ నేతృత్వంలో తమ వంతుగా సహాయక సహకారాలు అందిస్తామన్నారు. తొలిసారిగా ఎంపిగా గెలుపొంది ఉదయగిరి ప్రాంతంలో జరుగుతున్న ఈ గంథ మహోత్సవానికి రావడం సంతోషంగా ఉందన్నారు. భక్తులు అడిగిన ఈ మరుగుదొడ్ల నిర్మాణానికి తమవంతు సాయంగా ఆర్థిక సాయం చేశామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ పి చెంచల బాబు యాదవ్, మండల అధ్యక్షులు బయన్న, మైనార్టీ నాయకులు రియాజ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దర్గాను సందర్శిస్తున్న ఎంపి, ఎంఎల్ఎ

మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

పాఠశాల లైబ్రేరియన్ దురుసు ప్రవర్తన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న పసుపులేటి శ్రీనివాసులు అనే ఉద్యోగి తరచూ ఉద్యోగులపై అసభ్యంగా ప్రవర్తనగా పాల్పడుతూ ఉన్నాడని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ క్రమంలో శనివారం పాఠశాలకు సమయం దాటి వచ్చి తనకు హాజరవేయమని పాఠశాల సిబ్బందితో గొడవకు దిగి అడ్డుచెప్పిన హెడ్‌మాస్టర్‌పై కూడా దాడికి దిగడంతో పాఠశాల అధ్యాపక బృందం ఇతర ఉద్యోగులు భయాందోళనకు గురై పోలీసులకు సమాచారం అందించారు. అతని ప్రవర్తనపై గతంలో కూడా రెండుసార్లు పోలీసులకు సమాచారం ఇచ్చి పోలీసులు మందలిచ్చిన కూడా ఇతని ప్రవర్తనలో మార్పు రాలేదని ఇతని ప్రవర్తన ఉన్మాదిలాగా ఉందని తరచూ మత్తు పదార్థాలు సేవించి అదే మత్తులో పాఠశాలకు వచ్చి సిబ్బందిపై విద్యార్థులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, అతని కారణంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా ప్రతిరోజు భయంభయంగా గడుపుతున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇతర ఉపాధ్యాయులు తెలిపారు. ప్రతిరోజు అతనితో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని, అతను పాఠశాలలో ఉంటే తామంతా కూడా పాఠశాల విడిపోతామంటూ పాఠశాల ఉద్యోగులందరూ తెలిపారు. విషయం తెలుసుకొని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్దకు వచ్చి అతని ప్రవర్తనపై మందలిస్తూ వీరు కూడా పోలీసులు సమాచారం ఇచ్చారు. పాఠశాల సిబ్బంది స్థానికుల సమాచారంతో హైస్కూల్ వద్దకు పోలీసులు వచ్చి అతన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

లోటస్ బ్యూటీపార్లర్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం ట్రంక్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన "లోటస్ బ్యూటీ పార్లర్"ను కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం ప్రారంభించారు. వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పోతుగంటి అలేఖ్య, అర్షియా బేగం, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్, జనసేన నేత పొబ్బాసాయి, సమ్మను వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

అవినీష్‌బాబుకు డాక్టరేట్ అందజేత

ప్రజాశక్తి-కావలి

మండలంలోని పూలదొరువుకు చెందిన తిరుమలశెట్టి అవినీష్‌బాబు భౌతికశాస్త్రంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. కావలి తీర ప్రాంతంలో మారుమూల గ్రామమైన పూలదొరువు నుంచి డాక్టర్ అందుకున్న తొలి విద్యార్థి డాక్టర్ అవినీష్‌బాబు కావడం విశేషం. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్ - వేలూరు తమిళనాడు)లో ప్రొఫెసర్ మాధురి నేతృత్వంలో ఆయన "మెటీరియల్ సైన్స్ ఎనర్జీ కన్వర్షన్ అండ్ ఎనర్జీ స్టోరేజ్" అనే అంశంలో పరిశోధన చేశారు. ఆయన పరిశోధనకు మెచ్చిన విట్స్ విశ్వవిద్యాలయం శుక్రవారం జరిగిన 39వ స్నాతకోత్సవంలో అవనీష్ బాబుకు డాక్టర్ పట్టాను ఇచ్చింది. సామాన్య రైతు కుటుంబానికి చెందిన తిరుమలశెట్టి సుధాకర్ బాబు, తల్లి రోహిణిల కుమారుడైన అవినీష్ భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందడంపై గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక విద్య పూలదొరువులో, హైస్కూల్, ఇంటర్ విద్య కావలిలో అభ్యసించిన అవినీష్, బిఎస్‌సి డిగ్రీని కావలిలోని మాగుంట డిగ్రీ కళాశాలలో అభ్యసించారు. అనంతరం విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ సెంటర్ కావలిలో ఎంఎస్‌సి ఫిజిక్స్ చేశారు. ఇక్కడ ప్రొఫెసర్ శివశంకర్‌రెడ్డి ప్రోత్సాహంతో పరిశోధనపై ఆసక్తి పెంచుకున్న అవినీష్ థినఫిల్మ్‌పై పరిశోధన చేశారు. ఆ తర్వాత దేశంలోనే అత్యుత్తమ విశ్వ విద్యాలయమైన విట్స్ కళాశాలలో పిహెచ్‌డి చేసేందుకు అర్హత సాధించారు. మారుమూల గ్రామం నుంచి సొంత మేధస్సుతో అత్యుత్తమ స్థాయికి ఎదిగిన అవినీష్‌బాబును తోటి పరిశోధకులతో పాటు వర్సిటీ ప్రొఫెసర్లు కూడా ప్రత్యేకంగా అభినందించారు.

తల్లిదండ్రులతో అవినీష్‌బాబు

నేడు జెవివి ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జన విజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించు షుగర్, బిపి, వైద్య శిబిరం ఆగస్టు 4న మొదటి ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీ షిరిడి సాయిరాం కళాశాలలో ప్రాంగణంలో ఉదయం 7గంటల నుండి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సభ్యులందరూ వారి పరిసర ప్రాంతాల్లో ఉన్న బిపి, షుగర్ వ్యాధులతో బాధపడుతున్న వారికి తెలియజేయాలని కోరుతున్నామన్నారు. వైద్య శిబిరానికి హాజరయ్యే పేషెంట్లు పాత మందుల చీటీని (పుస్తకం) తీసుకొని రావాలన్నారు. షుగర్ టెస్ట్ రూ.25, ఇన్సులిన్ 1 కి 80 రూపాయలు కే ఇస్తామన్నారు. రెండు నెలలకు అవసరమయ్యే మందులు కేవలం రూ.200 మాత్రమే ఈ వైద్య శిబిరంలో ప్రత్యేకంగా చూడడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ట్రిపుల్ ఐటిలో 'చందన'కు సీటు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పోలిరెడ్డి పల్లి ఉన్నత పాఠశాల 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన చందన రెండవ విడత కౌన్సిలింగ్‌లో ట్రిపుల్ ఐటీ, ఒంగోలులో సీటు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు హరి తెలియజేశారు. ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన చందనకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు అభినందనలు తెలియజేస్తున్నారు.

సముచిత స్థానం కల్పించండి..

ప్రజాశక్తి-వరికుంటపాడు

అనాదికాలం నుంచి పార్టీలో ఉండి పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేసిన వారికి సమిచ్చిత స్థానం కల్పించాలని వరికుంటపాడు పార్టీ మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు యాదవ్‌ను శనివారం అమరావతిలోని టిడిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించుకున్నారు. తాము ఎప్పటి నుంచో ఉన్నామని ఇటీవల జరిగిన ఎన్నికలలో కూడా భారీగా కృషి చేసి నియోజకవర్గంలోని అన్ని మండలాలకంటే వరికుంటపాడు మండలంలో అత్యధిక మెజారిటీ తెప్పించేందుకు శాయశక్తుల కృషి చేశామన్నారు. కాబట్టి త్వరలో ప్రకటించనున్న నామిటెడ్ పోస్టులలో మెట్ట ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు కల్పించటంతో పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి సముచిత న్యాయం కల్పించాలని వేడుకున్నారు. అనంతరం గత ఏడేళ్ల క్రితం నిర్మించిన తారు రోడ్డుకు సంబంధించిన బిల్లును దాదాపు 1కోటి 60లక్షల బిల్లును పనిచేసేన బిల్లును గత ప్రభుత్వం కనీసం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని అప్పులు తెచ్చి చేశామన్నారు. ఇప్పుడు టిడిపి అధికారంలోకి రావడంతో తమ అప్పులు తీర్చేందుకు అవకాశం వచ్చిందని ఎంతో సంతోషించామన్నారు. తాను చేసిన పనికి రావాల్సిన కోటి అరవై లక్షల నగదును చెల్లించాలని విన్నవించుకున్నామన్నారు.

లోకాస్ యాప్‌పై ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో వెలుగు సిబ్బందితో లోకాస్ యాప్‌పై సీతారాంపురం, ఉదయగిరి, వరికుంటపాడు మండలాల విఒఎలతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఐబి ఎపిఎం పి.చిన్నయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పొదుపుసంఘాల గ్రూపులు వివరాలు ప్రాథమిక సమాచారం జీవనోపాధుల వివరాలు బ్యాంకు రుణాల వివరాలతో కూడిన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఉదయగిరి ఎపిఎం ఖాజారహంతుల్లా, సీతారాంపురం, వరికుంటపాడు ఎపిఎంలు ఆయా మండలాల సిసిలు, విఒఎ పాల్గొన్నారు.

జిల్లాలో పూర్తి కాని బదిలీల పర్వం..

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికలు జరగటం.. ప్రభుత్వాలు మారడం.. అధికారులు మారడం.. సర్వసాధారణం అయిపోయింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసిపి ఓటమి చెందడంతో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన మారిపోవడంతో జిల్లాలో అప్పటి వరకు విధులు నిర్వహిస్తున్న అధికారులకు స్థానచలనం కలుగుతుంది. ఈ క్రమంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని రోజుల్లోనే కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ బదిలీ కావడం, ఎస్‌పి, కలెక్టర్ వెంట వెంటనే బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక స్థాయి అధికారులను బదిలీ చేసిన కొన్ని రోజులకు జిల్లా ఉన్నతాధికారుల క్రింది స్థాయిలో అధికారులను బదిలీ చేసింది. పోలీసు శాఖలో రూరల్ డిఎస్‌పిగా పనిచేస్తున్న వీరాంజనేయరెడ్డిని బదిలీ చేసి ఎస్‌పి కార్యాలయానికి పరిమితం చేసింది. అంతటితో ఆగకుండా డిజిపి కార్యాలయానికి రిపోర్టు చేయాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టరు వెంకటరమణను మాతృస్థానానికి బదిలీ చేస్తు ఖాళీ అయిన స్థానానికి డాక్టరు చైతన్యను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశించింది. అదే విధంగా జిల్లాకు చెందిన 42మంది తహశీల్దార్లను పలు విభాగాలకు బదిలీ చేస్తూ జిల్లా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది.

వీ
క్ష
ణం

రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన నియోజకవర్గం పరిధిలోని 30వ డివిజన్ శ్రామిక నగర్ ప్రాంతంలో రూ.35లక్షల నిధుల వ్యయంతో సిసి రహదారుల నిర్మాణం, కల్వర్టుల పనుల నిర్మాణానికి శంఖుస్థాపనలు, 24వ డివిజన్ పరిధిలోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ ప్రాంతంలో రూ.50లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం కల్వర్టుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా రూరల్ నియోజవర్గంలో మిగిలిపోయిన అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు తన శక్తి మేరకు కృషి చేస్తామని, ఎంపి సహాయంతో మరిన్ని నిధుల కేటాయింపు చేయించుకోని తనను ఆదరించిన ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామంటూ దూసుకుపోతున్నారు. వాహనమిత్ర పథకంలో ప్రభుత్వం డ్రైవర్లకు చేస్తున్న ఆర్థికసాయాన్ని బ్యాడ్జీ నెంబరుతో సంబంధం లేకుండా ప్రతి డ్రైవర్‌కు అందజేయాలని డిమాండ్ చేస్తూ నగరంలో ఆటో డ్రైవర్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కేరళ రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదల కారణంగా దెబ్బతిన్న వయనాడ్ ప్రాంతానికి చెందిన బాధితులను ఆదుకొనేందుకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా హాజరై తమవంతు విరాళాలను అందజేశారు.

టిడిపి నేతల మృతికి సంతాపం

ప్రజాశక్తి-ఉదయగిరి

టిడిపి నేతలు శ్రీనివాసులు యాదవ్, జానీ ఇరువురి మృతి పార్టీకి తీరని లోటని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గెట్టిపోయిన శ్రీనివాసులు యాదవ్, ఉదయగిరి పట్టణంలోని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగనపల్లి జానీ ఇరువురి మృతదేహాలను సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీనివాసులు యాదవ్ అంత్య క్రియలకు తనవంతు సాయంగా రూ.10వేలు ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యుల కు అందజేశారు. ఆయనవెంట టిడిపి నాయకులు ఓబుల్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వరరావు, శ్రీరాములు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

'ఇంటూరి'ని కలిసిన 'ఇస్కల'

ప్రజాశక్తి-కావలి

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి శ్రీహరిని కలిసిన జిల్లా ఎస్‌సి అండ్ ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, న్యాయవాది ఇస్కల సాయిప్రసాద్ శనివారం ఇంటూరిని మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రశేఖర్‌రెడ్డి, సాయిక్రిష్ణ, లోక్‌అదాలత్ మెంబర్ ఎం.మాలకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని తిక్కవరం, ఇస్కపల్లి, ఇర్లపాడు అంగన్‌వాడీ కేంద్రాల్లో సూపర్‌వైజర్ రాధ ఆధ్వర్యంలో తల్లిపాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ఉత్సవాలు 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లి ముర్రుపాలు బిడ్డకు అమృతం లాంటివని, తల్లిపాలు సంపూర్ణ ఆహారమన్నారు. వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయని, అలాగే వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందని తెలిపారు. మొదటి 6నెలలు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని 6నెలలు దాటిన తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహరం కూడా ఇస్తారన్నారు. తల్లిపాలు శిశువును నిమోనియా, అతిసారవంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయని వివరించారు. తిక్కవరం అంగన్‌వాడీ వర్కర్ స్వప్న, ఇర్లపాడు ఇస్కపల్లి అంగన్‌వాడీ వర్కర్స్ మల్లీశ్వరీ, సుశీల, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఆత్మకూరు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కేశవ నారాయణమ్మ తెలిపారు. శనివారం ఆత్మకూరు మండలంలోని కరటంపాడు మెయిన్-2 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు ఐసిడిఎస్ సిడిపిఒ సునీలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నారాయణమ్మ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలో ముర్రుపాలు బిడ్డకు అమృతం లాంటివని ఆమె అన్నారు. తల్లిపాలు బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలను ఉంటాయని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సురేఖ, మెర్సీ, శారద, నిర్మలమ్మ తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు ఆధ్వర్యంలో డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ సహకారంతో శనివారం ఉదయం 11 గంటలకు కచ్చేరిమిట్ట 20వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, ఐ.సి.డి.ఎస్. సూపర్‌వైజర్ సుహాసిని, టిడిపి నాయకులు పెంచలయ్య, దిలీప్ కుమార్ (మీకోసం స్వచ్ఛంద సంస్థ), శివ, రమణయ్య, ఎ.ఎన్.ఎమ్. సబిత, పోలీసు యశోద, అంగన్‌వాడీ టీచర్లు శాంతి, విజయలక్ష్మి, ప్రసన్న కుమారి, గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక బిసి కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పాలిచ్చే తల్లులకు, గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు చాలా ముఖ్యమని బిడ్డపుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు బిడ్డకు ఇవ్వాలని సూచించారు. ఎటువంటి పరిస్థితుల్లో కూడా వేరే పదార్థాలు ఇవ్వకూడదని తెలియజేశారు. తల్లిపాలు 6 నెలల వరకు తప్పనిసరిగా ఇవ్వాలని ఆ విధంగా ఇవ్వడం వల్ల బిడ్డకు తల్లికి మాతత్వం ఏర్పాటుతుందని ఆయన తెలిపారు. నూర్జహాన్, ఎఎన్‌ఎం రబ్బానీ బాషా, ఎంపిహెచ్ఎ రంతునిసా బేగం, సుజాత, సంజీవరాణి, అంకమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మండల పరిధిలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో అంగన్‌వాడీ స్కూల్‌లో శనివారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఎంపిపి యద్దలపూడి నాగరాజు పిల్లల తల్లులకు ముర్రుపాలు, తల్లిపాల విశిష్టత గురించి సూచనలు సలహాలు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎఎన్‌ఎంలు, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పాఠశాలల్లో 'శుభ్ దిన్ భోజన్'

ప్రజాశక్తి-ఉదయగిరి

మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా శుభ్ దిన్ భోజన్ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు నిర్వహించారు. శనివారం స్థానిక దళితవాడ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం పథకంను ఎర్రంశెట్టి శ్రీనివాసులు దాతృత్వంతో ఉదయగిరి యువ నాయకుడు అబీద్ అలీ వారి దాతృత్వంతో ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు చేతుల మీదగా ఒక్కరోజు విద్యార్థులకు కేకులు చాక్లెట్లు స్వీట్లు అరటి పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలకు పాల్గొని చేయూతనివ్వాలన్నారు.